# ప్రజలు

పాఠం 6

## కీలక భావనలు

- జన గణన: జనాభా అంతటికి సంబంధించిన సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయటాన్ని "జన గణన" అందురు.
- భారత దేశంలో సెన్సెస్ ఆఫ్ ఇండియా అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ జన గణనను నిర్వహిస్తుంది.
- భారత దేశంలో ప్రతీ పది సంవత్సరాలకు జన గణన చేపడుతున్నారు.
- భారత దేశంలో మొదటి జనగణనను 1872 లో చేపట్టారు.
- భారతదేశంలో మొదటి సంపూర్ణ జనగణనను 1881 లో చేపట్టారు.
- వయస్సువారీ వర్గీకరణ: పిల్లలు (15 సంవత్సరాలలోపు వాళ్లు), పనిచేసే వయస్సు ( 15-59 సంవత్సరాలు), వృద్ధులు ( 59 సంవత్సరాలు పైబడినవాళ్లు).
- లింగ నిష్పత్తి: ప్రతీ వెయ్యి మంది పురుషులకు ఎంత మంది స్త్రీలు కలరో తెలియజేయు భావనను "లింగ నిష్పత్తి" అందురు.
- అక్షరాస్యతా రేటు: ఏడేళ్లు పైబడిన వారిలో ఏదైనా భాషలో అర్ధవంతంగా చదవగల, రాయగల వారి శాతాన్ని అక్షరాస్యత రేటు అందురు.
- శ్రామిక జనాభా: 15 నుండి 59 సంవత్సరాల వయస్సు సమూహాన్ని శ్రామిక జనాభా అందురు.
- జనాభా మార్పు: ఒక దేశంలో లేదా ఒక ప్రాంతంలో ప్రజల సంఖ్యలో వచ్చే మార్పుని "జనాభా మార్పు" అందురు.
- జనాభా మార్పు పై ప్రభావం చూపే అంశాలు: జననాలు, మరణాలు, వలసలు.
- ఫెర్టిలిటి రేటు: సగటున ఒక స్త్రీ తన సంతానోత్పత్తి కాలంలో ఎంత మంది శిశువులకు జన్మనిచ్చిందో తెలియజేయునదే ఫెర్టిలిటి రేటు.
- జన సాంద్రత: సగటున ఒక చదరపు కిలో మీటరు విస్తీర్ణంలో నివసించే జనాభాను "జన సాంద్రత" అందురు.



www.digitalsocialteacher.in

- **జనాభా పెరుగుదల:** గత జన గణనతో పోల్చితే ప్రస్తుత జన గణనలో ప్రజల సంఖ్య పెరగటాన్ని "జనాభా పెరుగుదల" అందురు.
- **భ్రూణ హత్య:** తల్లి గర్భంలోనే శిశువును హత్య చేయటాన్ని "భ్రూణ హత్య" అందురు.

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

**1. నమూనా సేకరణ, జనగణన ద్వారా సమాచారం సేకరించటంలో తేడాలు ఏమిటి? కొన్ని ఉదాహరణలు రాయండి.**

i. నమూనా సేకరణ: ఎంపిక చేసిన అంశాల నుండి సమాచారాన్ని సేకరించటాన్ని "నమూనా సేకరణ" అందురు.

ఉదా: ఒక రాష్ట్రంలో ఎంపిక చేసిన గ్రామాల నుండి సమాచారాన్ని సేకరించి, రాష్ట్రంలో మొత్తం గ్రామీణ పరిస్థితులను అంచనా వేయటం.

ii. జనగణన మొత్తం అంశాల నుండి సమాచారం సేకరించగా, నమూనా సేకరణ లో కొన్ని ఎంపిక చేసిన అంశాల నుండి మాత్రమే సమాచారాన్ని సేకరించటం జరుగుతుంది.

**2. వ్యవసాయ భూమిని సాగుచేసే వ్యక్తికి, వ్యవసాయ కూలీకి మధ్య గల తేడాలేమిటి?**

i. తన సొంత భూమిలో కాని, ఇతరల భూమిని కౌలుకు తీసుకొని గాని పంటలును సాగుచేసే వ్యక్తిని వ్యవసాయ భూమిని సాగుచేసే వ్యక్తిగా చెప్పవచ్చు.

ii. ఇతరుల భూమిలో రోజువారీ కూలీ కోసం పనిచేసే వ్యక్తిని వ్యవసాయ కూలీగా చెప్పవచ్చు.

**3. అభివృద్ధిని అక్షరాస్యత ఎలా ప్రభావితం చేస్తుంది?**

i. అభివృద్ధిని అక్షరాస్యత అనుకూలంగా ప్రభావితం చేస్తుంది.

ii. నిరక్షరాశ్యులు కంటే అక్షరాశ్యులు అభివృద్ధికి ఎక్కువ దోహదపడతారని అనేక సర్వేలు తెలుపుతున్నాయి.

**4. భారత దేశ అక్షరాస్యతను ఇతర దేశాలతో పోల్చండి. బ్రెజిల్, శ్రీలంక, దక్షిణ ఆఫ్రికా, నేపాల్, బంగ్లాదేశ్, నార్వే, చిలీ, ఇండోనేసియా, ఎటువంటి సారూప్యాలు తేడాలు మీరు గమనించారు?**

i. 2011 జనాభాలెక్కల ప్రకారం భారతదేశంలో అక్షరాస్యత రేటు 74.04%.

www.digitalsocialteacher.in

ii. పైన ఉన్న అన్ని దేశాల అక్షరాస్యత రేట్లు భిన్నంగా ఉన్నాయి. నేపాల్ ( 66% ) మరియు బంగ్లాదేశ్ ( 57.7% ) లలో అక్షరాస్యత భారతదేశం కన్నా తక్కువగా ఉంది.

iii. బ్రెజిల్ - 90.4%, దక్షిణాఫ్రికా - 93%, చిలీ - 98.6%, శ్రీలంక - 91.2% నార్వే - 100% ఇండోనేషియా - 90.4%, అక్షరాస్యత రేట్లుగా కలవు. అన్ని, భారతదేశ అక్షరాస్యత కన్నా ఎక్కువ గా కలవు.

**5. ఆంధ్రప్రదేశ్‌లోని ఏ ప్రాంతాలలో జన సాంద్రత ఎక్కువగా ఉంది? దాని కారణాలు ఏమిటి?**

i. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సామాజికంగా, ఆర్థికంగా రెండు ప్రధానమైన ప్రాంతాలుగా వర్గీకరించవచ్చు. అవి కోస్తా ఆంధ్ర, రాయలసీమ.

ii. 2011 జనాభా లెక్కల ప్రకారం కోస్తా ఆంధ్ర ప్రాంతంలో ఎక్కువ జన సాంద్రత ఉంది.

iii. కోస్తా ఆంధ్ర ప్రాంతంలో అధికభాగం అత్యధికంగా సారవంతమైన నేలలు, డెల్టా ప్రాంతం. సేద్యంనకు అత్యంత అనుకూలమైన ప్రాంతాలు. అందువల్ల వ్యవసాయం ఈ ప్రాంతంలో అభివృద్ధి చెంది ఉంది.

iv. వ్యవసాయ రంగం వృద్ధి చెందుట వల్ల ఈ ప్రాంతంలో ప్రజలకు ఎక్కువ ఉపాధి అవకాశాలు కలవు.

v. అనుకూలమైన వాతావరణం, సారవంతమైన నేలలు, వ్యవసాయం వృద్ధి ఉపాధి కల్పన అవకాశాలు పుష్కలంగా ఉండటం వల్ల కోస్తా ఆంధ్ర ప్రాంతంలో అధిక జన సాంద్రత కలదు.

**6. లింగనిష్పత్తి చాలా ఎక్కువగాని, లేదా చాలా తక్కువగాని ఉంటే సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి.**

**లింగనిష్పత్తి ఎక్కువగా వుంటే సమాజంపై పడే ప్రభావం:**

i. **లింగ వివక్షత తక్కువగా ఉంటుంది.**

ii. **సమాజంలో పురుషులతో సమానంగా స్త్రీలకు కూడా సమాన అవకాశాలు ఉంటాయి.**

iii. **బాల్య వివాహాలు అరికట్ట బడతాయి.**

iv. **స్త్రీలు కూడా సమాజాభివృద్ధిలో కీలక ప్రాత్రను పోషిస్తారు.**

**లింగనిష్పత్తి తక్కువగా వుంటే సమాజంపై పడే ప్రభావం:**

i. లింగ నిష్పత్తి తక్కువగా ఉండుట వల్ల స్త్రీల పట్ల వివక్షత కొనసాగుతోంది.

ii. దీనివల్ల మహిళలకు అభివృద్ధిలో సమాన అవకాశాలు లభించటంలేదు.

iii. అత్యంత మౌలికమైన పోషకాహారం, శిశుసంరక్షణ, వైద్యం వంటి వాటిల్లో కూడా మహిళలు, బాలికల పట్ల వివక్షత కొనసాగుతోంది.

iv. బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే అవకాశం వుంటుంది.

7. జనాభా పెరుగుదల, జనాభా మార్పు మధ్య గల తేడాలను పేర్కొనండి.

| జనాభా పెరుగుదల | జనాభా మార్పు |
|---|---|
| i. ఒక ప్రాంతంలో నిర్ధిష్ట కాలంలో ఎంత జనాభా పెరిగిందో ఇది తెలియజేస్తుంది. | i. ఒక ప్రాంతంలో నిర్ధిష్ట కాల వ్యవధిలో జనసంఖ్యలో వచ్చిన మార్పును జనాభా మార్పు అందురు. |
| ii. ఇది కేవలం జన సంఖ్యలో పెరుగుదలను మాత్రమే తెలుపుతుంది. | ii. ఇది జన సంఖ్య పెరిగిందా, తగ్గిందా, స్థిరంగా ఉందా అనేది తెలియజేస్తుంది. |

www.digitalsocialteacher.in

Prepared by:

**Rambabu Sunkari**

SA(SS)

ZPHS, Garudabilli

Vizianagaram Dt